www.bestsocialteacher.com

నూతన ప్రశ్నాపత్రం – తెలుగు మీడియం

# PRE FINAL EXAMINATIONS A

## X CLASS – SOCIAL STUDIES

Time : 3.15 Hours] **Paper I & II** [Max. Marks : 100

సూచనలు:–

1. జవాబులు రాయడానికి కేటాయించిన మూడు గంటల సమయమునకు అదనంగా ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 నిమిషాల సమయం ఇవ్వబడినది.
2. అన్ని జవాబులను విడిగా ఇచ్చిన జవాబుల పుస్తకమునందే రాయవలెను.
3. ప్రశ్నాపత్రము నందు నాలుగు విభాగములు ఉన్నాయి.
4. నాలుగో విభాగమునందు అంతర్గత ఎంపిక (ఇంటర్నల్ ఛాయిస్) కు అవకాశం ఉంది.

---

## SECTION - I

**Note :**

1. ఈ విభాగం నందు ఏమైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువ మార్లు జవాబులు రాసినట్లయితే, మొదటగా రాసిన జవాబులు మాత్రమే పరిగణనలోకి తీసుకోబడుతుంది.
2. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు. **12 × 1 = 12**

1. హిమాలయాలలోని ఏవైనా రెండు వేసవి విడుదులను రాయండి.
2. తప్పుగా జతపరిచిన జతను గుర్తించి సమాధాన పత్రములో రాయండి.
   ఎ. జమ్ము కొండలు – జమ్ము కాశ్మీర్ బి. మిష్మి కొండలు – అరుణాచల్ ప్రదేశ్
   సి. కచార్ – అసోం డి. పాట్‌కాయ్ – ఉత్తర ప్రదేశ్
3. నానాజాతి సమితి రూపశిల్పి ఎవరు?
4. క్రింది వాక్యాలలో తప్పుగా ఉన్న దానిని సమాధాన పత్రములో రాయండి.
   ఎ. భారతదేశంలో ఆడ శిశువుల జననం 103 ఉండగా, మగ శిశువుల జననం 100 గా ఉంది.
   బి. బాలురులతో పోల్చినపుడు బాలికలకు విద్య, అభివృద్ధిలో సమాన అవకాశాలు లేవు.
   సి. పోషకాహారం, ఆరోగ్యం విషయాలలో బాలురు, బాలికల మధ్య వివక్షత కనబడుతున్నది.
   డి. 0–5 సంవత్సరాల మధ్య వయస్సు పిల్లలలో బాలురకంటే బాలికలకే జీవించి ఉండటానికి అవకాశాలు ఎక్కువ.
5. సరైన దానిని గుర్తించి రాయండి.
   1. డబ్ల్యు.టి.ఓ. అనగా – ప్రపంచ ఆరోగ్య సంస్థ 2. ఇది విదేశీ వర్తకంపై ఆంక్షలు విధిస్తుంది.
   (ఎ) రెండూ సరైనవి. (బి) రెండూ సరైనవి కావు. (సి). 1 మాత్రమే సరైనది (డి). 2 మాత్రమే సరైనది.
6. నవంబర్ 26, 1949 యొక్క ప్రత్యేకతను గుర్తించండి.
   ఎ. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినది
   బి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినది.
   సి. రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటైనది.
7. C.C.P.ని విస్తరించి రాయండి.
8. నర్మదానది – అమరకంటక్ :: కావేరి నది – ..............?

www.bestsocialteacher.com

www.bestsocialteacher.com



9. ప్రక్క చిత్రం ఏ ఉద్యమానికి సంబంధించినది.

8. త్రైపాక్షిక కూటమికి సంబంధించి సరికానిది ఏది?

| |
|---|
| జర్మనీ, ఫ్రాన్స్, ఆస్ట్రియా, ఇటలీ |

9. ఈ క్రింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నకు సమాధానం రాయండి.

> ఫలితంగా 1948, ఫిబ్రవరి 14 న అఖిల భారత హిందూ మహాసభ 'రాజకీయ కార్యక్రమాన్ని త్యజించి నిజమైన సంస్థాగత పనిమీద దృష్టి కేంద్రీకరించాలని' నిర్ణయించింది. ఒక రంకంగా తీవ్రవాద గాడ్సే అంతిమంగా తన మిత్రులకు, ఎంచుకున్న పంథాకి హాని కలిగించాడు.

ప్రశ్న : హిందూ మహాసభ తన కార్యక్రమాలు మార్చుకోవడానికి దారిదీసిన సంఘటన ఏది?

## SECTION - II

**Note :** 1.అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2. ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు

13. భారతదేశ ప్రధాన భౌగోళిక విభజనలు ఏవి?

14. అడవుల నిర్మూలన భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో జరుగుతున్నది. అడవుల క్షీణతను తగ్గించడానికి ఏవైనా రెండు సూచనలు చేయండి.

15. క్రింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| 1. గౌచో తెగవారు | ఎ). డి.డి.టి. పిచికారీ |
| 2. మస్సాయి యోధులు | బి). కెన్యా |
| 3. కియాంగ్ గిరిజనులు | సి). దక్షిణ అమెరికా |
| 4. రాచెల్ కార్సన్ | డి). టిబెట్ |

16. చిత్రాలను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




1. ఈ రెండు చిత్రాలు ఏమి తెలియజేస్తున్నాయి?
2. ఈ చిత్రాలు ఏ దేశంలో ప్రచురితమయ్యాయి?

17. SPIC మరియు CPIC లను విస్తరించి రాయండి.

18. ఏక పార్టీ మరియు బహుళ పార్టీ విధానాల మధ్య గల తేడా ఏమిటి?

19. క్రింద కనబరిచిన రాజకీయ పార్టీలలో రాష్ట్ర స్థాయి మరియు జాతీయ పార్టీలను గుర్తించి పట్టిక రూపంలో రాయండి.

BJP, YSRCP, TDP, CPM, CPI, DMK, కాంగ్రెస్, AGP

| జాతీయ పార్టీలు | రాష్ట్ర స్థాయి పార్టీలు |
|---|---|
| | |

20. ప్రపంచ శాంతిని కోరుతూ ఏవైనా రెండు నినాదాలు రాయండి.

## SECTION - III

**Note :** 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు

21. ప్రజలు సాధారణంగా అసంఘటిత రంగంలో పనిచేయడానికి ఇష్టపడరు. కారణమేమి?

www.bestsocialteacher.com

22. విశాఖ పట్టణంలో జనాభా పెరుగుదలకు గల కారణం ఏమిటి?

23. ఇచ్చిన సమాచారం ఆధారంగా పై చిత్రాన్ని గీచి, మీరు ఏమి గమనించారో రాయండి.

| రైతుల రకాలు | సాగు చేస్తున్న భూమి శాతం |
|---|---|
| చిన్న రైతులు | 48% |
| మధ్య తరగతి, చిన్న రైతులు | 52% |

24. కాలపట్టికను గమనించి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

| | |
|---|---|
| జర్మనీ పోలెండ్‌పై దాడి చేయుట, రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం | సెప్టెంబర్ 1, 1939 |
| జర్మనీ యు.ఎస్.ఎస్.ఆర్.పై దాడి | జూన్ 22, 1941 |

(ఎ). రెండవ ప్రపంచ యుద్ధానికి గల తక్షణ కారణం ఏమిటి?

(బి). రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జర్మనీ యుఎస్ఎస్ఆర్ పై గొప్ప దాడి చేసింది. అది ఎప్పుడు?

25. భారత రాజ్యాగం యొక్క ముఖ్య లక్షణాలను రాయండి.

26. "సంకీర్ణ ప్రభుత్వాలు రాజకీయ అస్థిరతకు దారిదీస్తాయి". దీనిపై వ్యాఖ్యానించండి.

27. నామ్ ( NAM) అనగానేమి? దాని ముఖ్య లక్ష్యాలు ఏమిటి?

28. మ్యాప్‌ను గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




1. నల్ల సముద్రానికి సమీపంలోని అక్ష రాజ్యాలు ఏవి?
2. నార్వేకి తూర్పున గల దేశం ఏది?

## SECTION - IV

**Note :** 1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. **5 × 8 = 40**

29. (ఎ). "హిమాలయాలు ఉండటం భారతదేశానికి ఒక వరం." దీనిని సమర్థిస్తూ కొన్ని వాక్యాలు రాయండి.

(లేదా)

"భారతదేశ వ్యవసాయం ఋతుపవనాలపై పూర్తిగా ఆధారపడి ఉంది." ఋతుపవనాల చక్రాన్ని వివరించండి.

30. భారతదేశంలో చేపట్టిన భూసంస్కరణలను చైనాలో చేపట్టిన భూసంస్కరణలతో పోల్చండి.

(లేదా)

సామాజిక ఉద్యమాల మౌళిక అంశాలు ఏవి?

31. (ఎ). "వలస కార్మికుల పిల్లలలో చాలామంది మధ్యలోనే బడి మానేస్తున్నారు." దీనిపై మీ అభిప్రాయాన్ని రాయండి.

(లేదా)

క్రింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నకు సమాధానం రాయండి.

> భారతదేశంలో చాలా మంది దంపతులు ఆడ పిల్లకంటే మగ పిల్లలు కావాలనుకోవడం భారతదేశంలో లింగ వివక్షను తెలియజేస్తున్నది. ఇది చాలా ఆందోళన కలిగించే అంశం. ఇటువంటి పురుషాధిక్య సమాజంలో మగ శిశువుల మరణాల కంటే ఆడ శిశువుల మరణాలు ఎక్కువగా ఉంది. చాలా కుటుంబాలు ఆడపిల్లలు పుట్టడం అనేది ఒక భారంగా భావిస్తున్నారు. మహిళల విద్య అనేది లింగ వివక్షతను తగ్గించడానికి ఒక ఆయుధంగా పనిచేస్తుంది.

ప్రశ్న: లింగ నిష్పత్తి ఉన్న తేడా సమాజంపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతుంది?

32. (ఎ) గ్రాఫ్‌ను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




1. 1914లో ప్రధాన శక్తులు ఆయుధాల కోసం చేసిన ఖర్చు ఎంత?
2. త్రైపాక్షిక కూటమిలోని దేశాలు ఏవి?
3. త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్న దేశాలు ఏవి?
4. 1880–1914 మధ్య ఆయుధాల మీద ఖర్చు ఎంత?

(లేదా)

(బి). చిత్రాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.



అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు

1. 1955–1975 మధ్య ఏ దేశం వద్ద అణ్వాయుధ నిల్వలు ఎక్కుగా ఉన్నవి?
2. 1965లో అమెరికా వద్ద ఎన్ని అణ్వాయుధాలు ఉన్నాయి?
3. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం రెండు కూటమిలుగా ఏర్పడడానికి కారణం ఏమి?
4. 1990 తర్వాత అణ్వాయుధాల నిల్వలు తగ్గిపోవడానికి కారణాలు ఏమి?

33. (ఎ) భారతదేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

1. హిమాచల్ ప్రదేశ్ రాజధాని
2. భారతదేశంలో ఎత్తైన శిఖరం
3. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొండలు
4. ఖనిజ వనరులు ఎక్కువగా గల పీఠభూమి

(లేదా)

(బి) ప్రపంచ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

1. ప్రపంచంలో వరిని ఎక్కువగా ఉత్పత్తి చేసే దేశాలలో మూడవది.
2. ప్రజలు "కోలన్స్" అని పిలువబడే దేశం
3. మంచూ వంశస్థులు పరిపాలించిన దేశం
4. యూరోబా తెగ వారు నివసిస్తున్న దేశం

www.bestsocialteacher.com

# PREFINAL - A

## SOCIAL STUDIES

## జవాబులు

## SECTION-I

1. హిమాలయ వేసవి విడుదులకు ఏవేని రెండు ఉదాహరణలు

జ. హిమాలయ వేసవి విడుదులకు ఉదాహరణలు:

ఎ) సిమ్లా బి) ముస్సోరి సి) రాణిఖేట్ డి) నైనిటాల్

2. క్రింది వానిలో తప్పుగా జతపరచబడినది ఏది?

ఎ) జమ్మూ కొండలు - జమ్మూ & కాశ్మీర్

బి) మిష్మి కొండలు - అరుణాచల్ ప్రదేశ్

సి) కొచ్చార్ - అస్సాం డి) పాట్కాయ్ - ఉత్తర ప్రదేశ్

జ. డి) పాట్కాయ్ - ఉత్తర ప్రదేశ్

3. అలీనోద్యమ నిర్మాత ఎవరు?

జ. జవహర్ లాల్ నెహ్రూ

4. క్రింది వాక్యాలలో సరికానిది ఏది?

ఎ) భారతదేశంలో ప్రతి 100 మంది మగపిల్లలకు, 103 మంది ఆడపిల్లలు పుడుతున్నారు.

బి) విద్యాలోను, అభివృద్ధి లోను, ~~మగపిల్ల~~ ఆడపిల్లలు సమాన అవకాశాలను పొందటం లేదు.

సి) పోషకాహారం మరియు ఆరోగ్య విషయములలో మగపిల్లలు, ఆడపిల్లల మధ్య వివక్షత ఉంది.

డి) 0-5 సం॥ వయస్సు గల వారిలో ఆడపిల్లల కన్నా, మగపిల్లలు తక్కువగా బ్రతుకుతున్నారు.

జ) AD

5. క్రింది వానిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.

www.bestsocialteacher.com Scanned by CamScanner

1) WTO అనగా ప్రపంచ వాణిజ్య సంస్థ

2) విదేశీ వాణిజ్యాన్ని ఇది నియంత్రిస్తుంది.

a) రెండూ సరైనవి          b) రెండూ సరైనవి కావు

c) 1 మాత్రమే సరైనది          D) 2 మాత్రమే సరైనది.

జ) · 'సి'

6. నవంబరు 26, 1949 యొక్క ప్రాముఖ్యత (సరైన దానిని ఎంచుకొనుము)

* రాజ్యాంగ అమలు          * భారతదేశ స్వాతంత్ర్యం

* రాజ్యాంగ ఆమోదం          * డ్రాఫ్టింగ్ కమిటీ ఏర్పాటు

జ. రాజ్యాంగ ఆమోదం

7. C.C.P ను విస్తరించుము.

జ. చైనా కమ్యూనిస్టు పార్టీ

8. నర్మద : అమరకంటక్ :: కావేరి : ?

జ. బ్రహ్మగిరి కొండలు

9. ప్రక్క నున్న ఫోటో ఏ ఉద్యమానికి సంబంధించినది?

జ. నర్మదా బచావో ఆందోళన్

10. త్రైపాక్షిక కూటమి కి సంబంధం లేనిది ఏది?

జ. జర్మని, ఫ్రాన్స్, ఆస్ట్రియా, ఇటలీ

జ. ఫ్రాన్స్

11. జర్మని పార్లమెంటును ______ అంటారు.

జ. రాచ్‌స్టాగ్

12. క్రింది పేరాను చదివి, ప్రశ్నకు సమాధానమివ్వండి.

ఫలితంగా 1948 ఫిబ్రవరి 14న అఖిల భారత హిందూ మహాసభ 'రాజకీయ కార్యక్రమాన్ని త్యజించి నిజమైన సంస్కృతిక 16. ... మీద దృష్టి కేంద్రీకరించాలని' నిర్ణయించింది. ఈ రకంగా


Scanned by CamScanner

www.bestsocialteacher.com

తీవ్రవాద గాడ్సే అంతిమంగా తన ఆశయాలు, ఎంచుకున్న పంథాకే హాని కలిగించాడు.

ప్ర: హిందూ మహా సభ ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి కారణం ఏమిటి?

జ. హిందూ మహా సభలో సభ్యుడైన తీవ్రవాద గాడ్సే గాంధీజీని హత్య చేయడం.

## SECTION - II

13. భారత దేశ ప్రధాన భౌగోళిక స్వరూపాలను వ్రాయుము.

జ. ఎ) హిమాలయాలు బి) గంగా - సింధూ మైదానం
సి) ద్వీపకల్ప పీఠభూమి డి) తీరప్రాంత మైదానాలు
ఇ) ఎడారి ఎఫ్) ద్వీపాలు

14. భారతదేశం లోని అన్ని ప్రాంతాలలోనూ అడవి నిర్మూలన జరుగుతోంది. అడవి నిర్మూలనను ఆపడానికి ఏవైనా రెండు మార్గాలు సూచించండి.

జ. 1. చెట్ల నరికివేతను ఆపడం
2. WALTA చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం.

15. List A మరియు List B లలోని అంశాలను జతపరచండి.

| List A | List B |
|---|---|
| 1. గాచో | a) DDT చల్లడం |
| 2. మసాయ్ | b) కెన్యా |
| 3. క్యాంగ్ | c) దక్షిణ అమెరికా |
| 4. రాచెల్ కార్సన్ | D) టిబెట్ |

జ. 1-c, 2-b, 3-d, 4-a

16. పరిశీలించి జవాబును వ్రాయండి.

www.bestsocialteacher.com Scanned by CamScanner

a) పై రెండు చిత్రాలు ఏం చెప్తున్నాయి?

జ. ఆ యుద్ధం శిధ్ధులతో కూడుకున్నది మరియు ఎంతో మంది ప్రజల జీవితాలను ప్రభావితం చేసింది.

b) ఏ దేశాలు ఇవి ప్రయోగించబడ్డాయి?

జ) U.S.A

17) SPIC మరియు CPIC అనగా ఏమి?

జ. SPIC : రాష్ట్ర ప్రజా సమాచార కమీషనర్

CPIC : కేంద్ర " " "

18) ఏక పార్టీ మరియు బహుళ పార్టీ వ్యవస్థలు గల భేదమేమి?

జ. 1. ఏక పార్టీ వ్యవస్థ – ఒకే పార్టీ ఉండి, పరిపాలిస్తుంది.

2. బహుళ పార్టీ వ్యవస్థ – చాలా పార్టీలు ఉండి, ఎన్నికలలో పాల్గొంటాయి.

19. క్రింది రాజకీయ పార్టీలను, జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలుగా విభజించి, పట్టికను తయారు చేయండి.

"BJP, YSR - CP, TDP, CPM, CPI, DMK, కాంగ్రెస్-I, AGP".

| జాతీయ పార్టీలు | ప్రాంతీయ పార్టీలు |
|---|---|
| | |

జ.

| వ.సం | జాతీయ పార్టీలు | ప్రాంతీయ పార్టీలు |
|---|---|---|
| 1. | భారతీయ జనతా పార్టీ | DMK |
| 2. | కాంగ్రెస్ - I | TDP |
| 3. | CPI | AGP |
| 4. | CPM | YSRCP |

ప్రపంచ శాంతిని పెంపొందించుటకై రెండు నినాదాలు వ్రాయు

www.bestsocialteacher.com
Scanned by CamScanner

జ.) 1. యుద్ధాలు వద్దు - శాంతి ముద్దు
2. యుద్ధం వినాశకరం - శాంతి అభివృద్ధి దాయకం

## SECTION-III

21. అవ్యవస్థీకృత రంగంలో పనిచేయడానికి ప్రజలు సాధారణంగా ఇష్టపడరు. ఎందుకు?

జ.) 1. అవ్యవస్థీకృత రంగంలో అధిక భాగం ప్రభుత్వ నియంత్రణలో ఉండదు.
2. నియమ నిబంధనలు ఉండవు.
3. ఉద్యోగాలు క్రమబద్ధీకరించి ఉండవు.
4. తక్కువ వేతనాలు
5. సెలవులు పొందటం కష్టసాధ్యం
6. వేతనంతో కూడిన సెలవులు ఉండవు.
7. ఉద్యోగ భద్రత ఉండదు.
8. పని ప్రదేశంలోని పరిస్థితులు సరిగా ఉండవు.

22. విశాఖపట్నంలో జనాభా పెరుగుదలకు కారణాలేవి?

జ.) 1. కొన్ని దశాబ్దాలనుండి, విశాఖ పట్నం జనాభా చెప్పుకోదగినంతగా పెరుగుతూనే ఉంది.
2. దానికి ప్రధాన కారణం విశాఖపట్నం ఒక రేవు పట్టణం.
3. ఈ జనాభా పెరుగుదల, ఆర్థిక మరియు సామాజిక అవకాశాలలో పెరుగుదలను సూచిస్తుంది.
4. పరిశ్రమలను నెలకొల్పటం
5. ఆహ్లాదకరమైన వాతావరణం
6. ఉపాధి మెరుగైన ఉపాధి అవకాశాలు


Scanned by CamScanner

23. క్రింది సమాచారాన్ని పై చార్టు రూపంలోకి మార్చండి. మీ పరిశీలనను వ్రాయండి.

| వివిధ రకాల రైతులు | సాగు విస్తీర్ణ శాతం |
| --- | --- |
| చిన్న రైతులు | 48% |
| మధ్య మరియు పెద్ద రైతులు | 52% |

జ. సాగు విస్తీర్ణం




పరిశీలన: సాగు విస్తీర్ణంలో అధిక భాగం (52%) మధ్య మరియు పెద్ద రైతుల ఆధీనంలో ఉండగా, అల్ప భాగం (42%) చిన్న రైతుల ఆధీనంలో ఉంది.

24. క్రింది కాలక్రమానుగత చార్టును పరిశీలించి, జవాబులు వ్రాయండి.

| | |
| --- | --- |
| రెండవ ప్రపంచ యుద్ధ ప్రారంభం - పోలండ్ పై జర్మని ఆక్రమించటం | సెప్టెంబరు 1, 1939 |
| జర్మని USSR పై దండెత్తటం | జూన్ 22, 1941 |

అ) రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణమేమిటి?
జ. పోలెండ్ పై జర్మని దండెత్తటం
ఆ) USSR పై జర్మని దండెత్తే సాహసం చేసింది. ఎప్పుడు?
జ) 1941, జూన్ 23 న

25. భారత రాజ్యాంగ నాలుగు ముఖ్య లక్షణాలను వ్రాయండి.
జ) 1. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం


Scanned by CamScanner

www.bestsocialteacher.com

2. దృఢ మరియు అదృఢ రాజ్యాంగం
3. పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్యం
4. ఏక పౌరసత్వం   5. ఏకీకృత మరియు సమాఖ్య లక్షణాలు

26. 'సంకీర్ణ ప్రభుత్వాలు రాజకీయ అస్థిరతకు కారణమవుతాయి'. వ్యాఖ్యానించండి.

జ. 1. కొన్నిసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు కావాల్సిన సీట్లను ఏ ఒక్క పార్టీ గెలుచుకోలేకపోవచ్చును, కొ. భావ సారూప్యత కలిగిన కొన్ని పార్టీలు కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి.

2. ఈ పార్టీలన్నీ కలిసి ఒక ఉమ్మడి ~~ఒప్పందాని~~ ఒప్పందానికి రావాల్సి ఉంటుంది. కాని ఇది అంత సులువు కాదు.

3. చిన్న, భాగస్వామ్య పార్టీలు వారి వారి స్వప్రయోజనాలకై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాయి.

4. ఈ పార్టీలు మద్దతు ఉపసంహరించుకుంటాయేమోనన్న భయంతో ప్రభుత్వం కొన్ని విధాన నిర్ణయాలను తీసుకోలేకపోతుంది. దాంతో ప్రభుత్వం అస్థిరపడుతుంది.

దీనిని సంకీర్ణ ప్రభుత్వాలలో తరచూ కనిపించే 'విధాన పక్షవాతం' అంటారు.

27. NAM అనగా నేమి? దాని ప్రధాన లక్ష్యాలేవి?

జ. 1. రెండు బలమైన అధికార కూటములైన అమెరికా మరియు రష్యా కూటములలో చేరకపోవటం.

2. రెంటింటికి సమాన దూరంలో ఉంటూ, స్వతంత్ర్యంగా వ్యవహరించటం

లక్ష్యాలు:

1. ప్రపంచ శాంతిని పరిరక్షించటం
2. సభ్యదేశాలలో సహకారాన్ని పెంపొందించటం

www.bestsocialteacher.com Scanned by CamScanner

www.bestsocialteacher.com

3. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన వలస దేశాలని ఏ పెద్ద కూటములలోనూ చేరకుండా చూడటం
4. ప్రపంచ ప్రచ్ఛన్న యుద్ధ ప్రభావాన్ని తక్కువ చేయటం

28. పటాన్ని చూసి, జవాబులు వ్రాయండి.

a) నల్ల సముద్రానికి దగ్గరగా ఉన్న ఒక్క రాజ్యం
b) నార్వే కు తూర్పున గల దేశం
జ. a) టర్కీ b) స్వీడన్

## SECTION - IV

29. a) "మన దేశానికి హిమాలయాలు ఒక వరం". ఈ వాక్యాన్ని సమర్థించండి.

జ. 1. హిమాలయాల ఆవిర్భావం, భారతదేశ శీతోష్ణస్థితి అనేక రకాలుగా ప్రభావితం చేస్తాయి.

2. శీతాకాలంలో మధ్య ఆసియా నుండి వీచే అతి శీతల పవనాలను అడ్డుకొని భారతదేశ మైదానాలను కాపాడుతున్నాయి.

3. వేసవి కాలంలో వర్షాలకు, ఋతుపవన శీతోష్ణస్థితికి హిమాలయాలు కారణమౌతున్నాయి.

4. హిమాలయాలలోని హిమనీ నదాల నుండి నీటిని పొంది జీవ నదులు ప్రవహిస్తున్నాయి.

5. ఈ నదులు పెద్ద మొత్తంలో సిల్టు మట్టిని తెచ్చి, మైదానాలను సారవంతం చేస్తున్నాయి.

6. ప్రఖ్యాత వేసవి విడుదులైన సిమ్లా, ముస్సోరి, నైనిటాల్, రాణిఖేట్ లాంటివి సతత హరితారణ్యాలతో కప్పబడి ఉన్నాయి.

www.bestsocialteacher.com

Scanned by CamScanner

www.bestsocialteacher.com

7. ఈ లోయలు పష్మీనా శాలువలకు ప్రసిద్ధి.
8. వాల్నట్స్, సంస్కృతులకు వారధుల్లా పనిచేసే కనుమలు హిమాలయాలలో ఉన్నాయి.

(లేదా)

b) "భారత దేశ వ్యవసాయం మొత్తం ఋతుపవనాలపై ఆధారపడి ఉంది". ఋతుపవన వ్యవస్థను వివరించండి.

జ. 1. భారతదేశ శీతోష్ణస్థితి ఋతుపవనాల వలన ఎంతగానో ప్రభావితమౌతోంది.
2. మనకు ఉష్ణమండల ఋతుపవన శీతోష్ణస్థితి ఉంది.
3. మన ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా వ్యవసాయాధారితమైంది.
4. మన వ్యవసాయం ప్రధానంగా వర్షాధారం
5. ఈ వర్షపాతం ఋతుపవనాలపై ఆధారపడి ఉంది.
6. వేసవి కాలం చివర్లో, దక్కన్ పీఠభూమిలో ఋతుపవనారంభ జల్లులు కురుస్తాయి. ఇవి మామిడి పండ్లు పక్వానికి రావడానికి దోహద పడుతాయి.
7. జూన్ మరియు సెప్టెంబర్ మధ్య కాలంలో, నైఋతి ఋతుపవనాలు అరేబియా శాఖ మరియు బంగాళాఖాత శాఖలుగా వీస్తాయి.
8. నైఋతి ఋతుపవన కాలంలో ఖరీఫ్ పంటలను పండిస్తారు. ఉదా: వరి
9. అక్టోబరు నుండి డిసెంబరు వరకు ఈశాన్య ఋతుపవన కాలం. ఈ కాలంలో పశ్చిమ విక్షోభాల వలన తుఫాన్లు ఏర్పడతాయి.
10. ఈ కాలంలో రబీ పంటలు పండిస్తారు.
11. ఈ కారణాల వలన భారతదేశ వ్యవసాయం మొత్తం ఋతుపవనాలపై ఆధారపడుతోంది.

www.bestsocialteacher.com

Scanned by CamScanner

30. చైనా మరియు భారతదేశాలలో అమలు పరచిన భూ సంస్కరణలను పోల్చండి.

| భారతదేశం | చైనా |
| --- | --- |
| (1) ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మూడు రకాలైన భూసంస్కరణలు అమలు పరిచారు. | (1) 1946 లో చైనా కమ్యూనిస్టు పార్టీ భూ సంస్కరణలను ప్రారంభించింది. |
| (2) ఆ మూడు రకాలు<br>a) జమీందారీ వ్యవస్థ రద్దు<br>b) కౌలు సంస్కరణలు<br>c) భూ గరిష్ట పరిమితి | (2) భూములు మరియు ఇతర ఆస్తులు, పేదలకి పంచబడ్డాయి. |
| (3) భూ సంస్కరణలు అమలు చేశారు. | (3) చాలా పటిష్టంగా అమలు పరిచారు. |
| (4) జమీందారీ వ్యవస్థను రద్దు చేశారు. భూమి లేని రైతులకు భూ పంపిణీ జరగలేదు. | (4) రైతులచే ఎంతో మంది భూస్వాములు చంపబడ్డారు. 1950 తరువాత రైతులు కూటమిగా ఏర్పడి, భూమిని పంచుకున్నారు. |

(లేదా)

b) సామాజిక ఉద్యమాల ప్రధాన లక్షణాలేవి?

జ) 1. సామాన్య ప్రజల కోసం ఒక మంచి సామాజిక మార్పును తెచ్చే బలమైన మార్గమే సామాజిక ఉద్యమాలు

2. ఇవి న్యాయం, ప్రజాస్వామ్యం, పౌర మరియు మానవ హక్కులపై ఆధారపడి ఉన్నాయి.

3. ఈ ఉద్యమాలు అహింసాయుతంగా ఉండాలి.

4. హింసా పద్ధతులకు పాల్పడే వారిని తిరుగుబాటుదారులుగా పరిగణిస్తారు.

5. సామాజిక ఉద్యమాలు సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధిని కాంక్షిస్తాయి.


Scanned by CamScanner

www.bestsocialteacher.com

6. ప్రజాస్వామ్యం ప్రజల ప్రభుత్వం అయినప్పటికీ, అన్ని వర్గాల సమస్యలను పరిష్కరించుటలో ఇవి కొన్నిసార్లు విఫలమౌతుంటాయి.

7. వారి అవసరాల ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే అవకాశాన్ని ప్రజాస్వామ్యం ప్రజలకు కల్పిస్తుంది.

8. వారి డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించేవరకు ఆయా వర్గాల ప్రజలు పోరు చేయాలి.

ఉదా: తెలంగాణా రాష్ట్రం కోసం తెలంగాణా రాష్ట్ర సమితి ఉద్యమం

9. మద్యపాన నిషేధం, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయ భూములు, జీవనాధారం మరియు ఆరోగ్యం లాంటివి మన దేశ ముఖ్యమైన అవసరాలు.

31. a) "వలస కుటుంబాలలోని చాలా మంది పిల్లలు బడి మానేసినవాళ్ళే". వ్యాఖ్యానించండి.

జ) 1. అవును. ఇది నిజం. వలస కుటుంబాలు వలస వెళ్ళినప్పుడు చాలా మంది పిల్లలు బడి మానేస్తున్నారు.

2. వలస ప్రాంతాలలో చిన్న పిల్లలను చూసుకునే వసతులు లేకపోవడం

3. బడిలోని క్రష్ వంటి సదుపాయాలు లేవు, వాటిని పేద వారు భరించలేక పోవడం

4. కొన్ని వలస ప్రాంతాలలో పాఠశాలలు లేకపోవడం

5. వారు తిరిగి వచ్చినప్పుడు, వారి స్వంత ప్రాంతాల్లోని పాఠశాలల్లో పిల్లలను తిరిగి చేర్పించుకోకపోవటం

6. ఇవి చదువుల్లో శ్రద్ధను దెబ్బతీస్తున్నాయి.

7. వలస కుటుంబాల్లోని ఆడపిల్లలు, వారికంటే చిన్నవారిని చూసుకోవాల్సి రావడం

8. ఇటువంటి వారిని ప్రభుత్వ పాఠశాలలు చేర్చుకుంటున్నాయి

www.bestsocialteacher.com Scanned by CamScanner

www.bestsocialteacher.com

9. ఐనప్పటికీ, చదువులో వారు వెనుకబడుతున్నారు.
10. పిల్లల్లో ఇటువంటి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.

(లేదా)

b) క్రింది పేరాను చదివి, ప్రశ్నలకు సమాధానమివ్వుము

**పేరా**

ప్ర: లింగ నిష్పత్తిలో తేడా సమాజంపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతుంది?

జ. 1. స్త్రీ జనాభా తగ్గిపోతుంది.

2. భవిష్యత్తులో పెళ్ళి మగపిల్లలకు పెళ్లి కొరకు అమ్మాయిలు దొరకని పరిస్థితి వస్తుంది.

3. కుటుంబ వ్యవస్థ కూలిపోవచ్చు.

4. సమాజంలో లింగ వివక్ష పెరిగిపోతుంది.

5. సమాజంలో పురుషాధిక్యం పెరిగిపోతుంది.

32. a) క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి. జవాబులు వ్రాయుము.

1. 1914 లో ప్రధాన శక్తులు ఆయుధాల కోసం చేసిన ఖర్చు ఎంత?

జ. 397 మిలియన్ పౌండ్లు

2. త్రైపాక్షిక కూటమిలోని దేశాలు ఏవి?

జ. రష్యా, ఫ్రాన్స్ మరియు బ్రిటన్

3. త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్న దేశాలు ఏవి?

జ. జర్మనీ, ఆస్ట్రియా-హంగరీ, ఇటలీ

4) 1880-1914 మధ్య ఆయుధాల మీద ఖర్చు ఎంత?

జ. మూడు రెట్లు

www.bestsocialteacher.com Scanned by CamScanner

www.bestsocialteacher.com

b) చిత్రాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

1. 1955-1975 మధ్య ఏ దేశం వద్ద అణ్వాయుధ నిల్వలు ఎక్కువగా ఉన్నవి?
జ. అమెరికా సంయుక్త రాష్ట్రాలు

2. 1965లో అమెరికా వద్ద ఎన్ని అణ్వాయుధాలు ఉన్నాయి?
జ. సుమారు 30,000

3. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం రెండు కూటములుగా ఏర్పడటానికి కారణం ఏమి?
జ. 1. అమెరికా మరియు రష్యాల మధ్య సైద్ధాంతిక విభేదాలు
2. సైనికంగా ఆర్థికంగా ప్రపంచం పాలించాలనుకొని, రెండు కూటములుగా విడిపోయాయి.

4. 1990 తర్వాత అణ్వాయుధాల నిల్వలు తగ్గిపోవడానికి కారణాలు ఏమి?
జ. 1. USA మరియు USSR లపై అనేక శక్తుల వల్ల ఆయుధ పోటీ తగ్గి, అణ్వాయుధ పోటీలైన SALT, START లాంటి విరమించటం వల్ల అణ్వాయుధ నిల్వలు తగ్గాయి.
2. 1991 లో USSR పతనం తర్వాత ప్రచ్ఛన్న యుద్ధం ముగియడం కూడా ఒక కారణం

33. a) 1. సిమ్లా
2. $K_2$ శిఖరం
3. వింధ్య కొండలు
4. చోటా నాగపూర్

b) 1. వియత్నాం
2. ఫ్రాన్స్
3. చైనా
4. సైబీరియా

www.bestsocialteacher.com Scanned by CamScanner